క్లుప్తంగా

రోడ్డు మరమ్మతు పనుల పరిశీలన



రోడ్డు మరమ్మతు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువు కట్ట రోడ్డు ఇటీవల కుంగింది. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన తాత్కాలిక మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. ఆదివారం ఎమ్మెల్యే మందుల సామేల్, నీటి పారుదల శాఖ ఎస్ఈ శివధర్మతేజ, ఈఈ సత్యనారాయణ మరమ్మతు పనులను పరిశీలించారు. వాకివెంట ఐబీ ఏఈ అఖిల్, చంద్రశేఖర్, ఆర్అండ్‌బీ ఏఈ మెంట స్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు తదితరులు ఉన్నారు.

'మోటార్ వెహికిల్' చట్టాన్ని సవరించాలి



మాట్లాడుతున్న ఎండీ పాషా

రామన్నపేట : మోటార్ వెహికిల్ చట్టం -2019ని సవరించి రవాణ రంగంలోని కార్మికులకు సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌పోర్ట్ వర్కర్ అండ్ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ పాషా అన్నారు. ఆదివారం రామన్నపేటలో జరిగిన యూనియన్ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రవాణ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. అప్పం సురేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, గొరిగె సోములు, బొడ్డుపల్లి వెంకటేశం, పల్లె సత్యం, గుండాల భిక్షం, వేముల సైదులు, బైకాని నర్సింహ, స్వామి,గాదె పరమేష్, వడ్ల కొండ రమేష్, గట్టు నర్సింహ, సింగపంగ శ్రీధర్, పైళ్ల చింటు, మేకల నర్సింహ, శిరిషాల యాదగిరి పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు నివాళి

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో కండెం పాండురంగం, కాడిగళ్ల బాబు, ఇస్తారి, అశోక్, మల్లేశ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ఆదివారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొగామ్ ఆఫీసర్లు సాయివర్ధన్, జ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆలేరురూరల్ : ఆలేరు మండలంలోని మంతపురి గ్రామంలో కుమ్మరి సంఘం గ్రామశాఖ నూతన కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు సుధీర్ కుమార్ సమక్షంలో గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొరుటూరి సిద్దులు, గౌరవ అధ్యక్షులు కిష్టయ్య, ఉపాధ్యక్షులు చిన్నసిద్దులు, ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, కోశాధికారి రాములు, కార్యవర్గ సభ్యులు కొరుటూరి భిక్షపతి, ప్రభాకర్, సుధాకర్, పరుశరాములు, మధు, అశోక్, సతీష్‌ను ఎన్నుకున్నారు.

బునాదిగాని చెరువుకు పూజలు



పూజలు చేస్తున్న నాయకులు, రైతులు

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురంలోని బునాదిగాని చెరువు నిండి అలుగు పోస్తోంది. ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి చెరువు అలుగు వద్ద పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి , నాయకులు రేసు బుచ్చిరెడ్డి, మామిడి సత్తిరెడ్డి, బత్తిని సహదేవ, కాసుల వెంకటేశం పాల్గొన్నారు.

మన్ కీ బాత్ వీక్షించిన బీజేపీ శ్రేణులు

చౌటుప్పల్ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ఆదివారం బీజేపీ శ్రేణులు వీక్షించారు. అనంతరం సంఘ సేవకులు, సీనియర్ కార్యకర్తలను సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మాజీ సర్పంచ్ రమనగోని దీపిక, బూత్ అధ్యక్షుడు బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్‌రెడ్డి, దూదల భిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, గోవర్ధన్‌రెడ్డి, ఊడుగు యాదయ్య, అయిలయ్య, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, కొండాపురం దుర్గయ్య, నర్సింహ, పర్నె శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పర్నె అంజిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, లింగస్వామి, గణేష్ పాల్గొన్నారు.



ప్రమాదకరంగా ఉన్న మూల మలుపు

ప్రమాదకర మలుపు

ఆలేరు: ఆలేరు పట్టణంలోని కొలనుపాక-రఘునాథ్‌పూర్ రోడ్డులో రైల్వే గేట్ వద్ద గల మూలమలుపు ప్రమాదకరంగా ఉంది. ఆర్అండ్‌బీ అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాద హెచ్చరిక బోర్డులు, స్పీడ్‌బ్రేకర్లు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

విరిగి పడితే ప్రమాదమే..

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న చెట్టు పూర్తిగా ఎండిపోయి ప్రమాదకరంగా ఉంది. ఎండిన చెట్టు విరిగిపడితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. దీంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలలో ప్రమాదకరంగా ఉన్న ఎండిన చెట్టును తొలగించాలని పలువురు కోరుతున్నారు.



అడ్డగూడూరు : ప్రాథమిక పాఠశాలలో ప్రమాదకరంగా ఉన్న ఎండిన చెట్టు

ఉచిత కంటి వైద్య శిబిరం



వైద్య శిబిరంలో పాల్గొన్న ఫౌండేషన్ సభ్యులు

మోటకొండూర్: మండలంలోని అమ్మనబోలు గ్రామంలో శ్రీ వినాయక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లమాస విశ్వనాథం గౌడ్, వంగ రమేష్, చిట్టిమల్ల సత్యనారాయణ, క్యాసగల్ల మహేందర్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేశ భక్తిని పెంపొందించుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : యువత దేశ భక్తిని పెంపొందించుకోవాలని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి ప్రధాన వక్త శ్రీరాం ప్రసాద్‌జీ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ 1925 సంవత్సరం విజయదశమి రోజున ఆవిర్భవించిందన్నారు. శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఆర్ఎస్ఎస్ లక్ష్యాల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణ, సామాజిక సామరస్యత, కుటుంబ ప్రబోధన్, పౌర నియమాలు, స్వదేశీ వస్తువుల వాడకం లాంటి పంచపరివర్తన్ పేరిట సమాజాన్ని జాగృతం చేస్తున్నామన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశం మాట్లాడుతూ దేశ, విదేశాలలో దేశ భక్తులను తయారు చేయడంతో పాటు సనాతన ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడమే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు. అంతకుముందు డాక్టర్ కేశవరావ్‌జీ, భారతమాత, గూరుజీ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. దేశభక్తి గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ అరవింద్ అంకాల, బడుగు మహేశ్, కటకం నరహరి, కుడికాల సంతోష్, దత్తాత్రి, గడ్డం సాగర్, నిఖిల్, మనీష్, ఎన్నం శివకుమార్, డబ్బీకార్ సాహేశ్, మేకల రవీందర్‌రెడ్డి, చిక్క కృష్ణ, గంజి బస్వలింగం , వనం వెంకటేశం, గోవర్దన్ పాల్గొన్నారు.

భారతదేశ హితం కోసమే ఆర్ఎస్ఎస్ స్థాపన

చౌటుప్పల్ : భారతదేశ హితం కోసమే ఆర్ఎస్ఎస్ స్థాపన జరిగిందని ఏబీవీపీ ప్రాంత సంఘటన మంత్రి లవణకుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ను స్థాపించి విజయదశిమికి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆదివారం పట్టణ కేంద్రంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యక్తి నిర్మాణం, వ్యక్తి సౌశీల్యం కోసం డాక్టర్ కేశవరావు బలిరామ్ హెడ్గేవార్ ఆర్ఎస్ఎస్‌ను స్థాపించారని గుర్తు చేశారు. ఇంటి గడపలోపట మాత్రమే కులం ఉండాలని, భయటకు వస్తే మాత్రం మనమంతా హిందువలమన్నారు. ప్రతి ఒక్కరూ దేశ భక్తిని కలిగియుండాలన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీబీ.కృష్ణారావు, స్వయం సేవకులు, యువజన సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : శతాబ్ది ఉత్సవాల్లో మాట్లాడుతున్న వక్త శ్రీరాంప్రసాద్‌జీ



చౌటుప్పల్ : మాట్లాడుతున్న ఏబీవీపీ ప్రాంత సంఘటన మంత్రి లవణకుమార్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : శతాబ్ది ఉత్సవాలలో ధ్వజ ప్రణామం చేస్తున్న స్వయం సేవకులు



చౌటుప్పల్‌లో..

ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

వలిగొండ : మండలకేంద్రంలో ఆదివారం భగత్ సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గోద శ్రీరాములు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి మహేష్, మారోజు నర్సింహా చారి, సుద్దాల సాయికుమార్, మెట్టు లక్ష్మీనారాయణ,గుండెగాని నాగరాజు బాలగోని రాజు, బాలాగోని మచ్చ గిరి,దాసరి మాణికుమార్, కనబోయిన శివసాయి, ఆదిమూలం రమేష్, ఉప్పలయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని కేఆర్ భవన్‌లో భగత్‌సింగ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మొగుళ్ల శేఖర్‌రెడ్డి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి నర్సయ్య, సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, సహాయ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, బీసీ సంఘం మండల అధ్యక్షులు పెండెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు: పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, నాయకులు గొట్టిపాముల శ్రీనివాస్‌రాజు, దర్శి, బొడ్డు అంజనేయులు, అభి,రాజశేఖర్ పాల్గొన్నారు.



వలిగొండ : భగత్‌సింగ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న గోద శ్రీరాములు



మోత్కూరు : భగత్‌సింగ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పల్లెపాటి క్రాంతికి సన్మానం

భువనగిరి : పట్టణంలోని గణేష్ క్రికెట్ అకాడమీ నుంచి రాష్ట్ర స్థాయి ప్రాబబుల్స్‌కు ఎంపికైన పట్టణ కేంద్రానికి చెందిన పల్లె పాటి క్రాంతిని ఆదివారం డీసీపీ అక్షాంశ్ యాదవ్ సన్మానించారు. అనంతరం ఆయనకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ అమీన్‌బాబ,బీఆర్ఎస్ పట్టణ కమిటి అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, కేతన్, రతన్, కోచ్ తదితరులు పాల్గొన్నారు.

మహాచండీ దేవిగా అమ్మవారు



రామన్నపేట : వెల్లంకిలో చండీ హోమం నిర్వహిస్తున్న భవానీ మాలధారులు



రాజాపేట : రఘునాథపురంలో దుర్గామాత వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



బీబీనగర్: జైనపల్లిలో..



వలిగొండలో..



భువనగిరి: అన్నదానం చేస్తున్న నాయకులు



బొమ్మలరామారంలో..



మోత్కూరు : కుంకుమార్చన పూజల్లో పాల్గొన్న భక్తులు

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం



ఆలేరురూరల్ : ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



కుర్రారం ఊర చెరువులో పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్ : పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని రాఘవాపురం గ్రామంలో దండ్ల నరేష్, చందనల ఇందిరమ్మ ఇంటిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు రాని వారు ఎవరూ ఆందోళన చెందొద్దన్నారు. విడతల వారీగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామన్నారు. గత ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదన్నారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ ఆరె ప్రశాంత్, వెంకటేశ్వరరాజు, ఎం.ఎ ఎజాజ్, తుంగ కుమార్, బుగ్గ నవీన్, కర్రె అజయ్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాజాపేట : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కుర్రారం గ్రామం ఊరచెరువు అలుగు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ నాయకులు బుడిగె పెంటయ్య గౌడ్, కేదారి, బూత్కూరు నర్సిరెడ్డి, మోత్కుపల్లి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఖరారు

యాదగిరిగుట్ట రూరల్: మండలవ్యాప్తంగా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లను ప్రకటించారు. గుట్ట ఎంపీపీ రిజర్వేషన్ (జనరల్ మహిళ) జెడ్పీటీసీ (జనరల్) ఖరరయ్యాయి.

సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఇలా..

వంగపల్లి (ఎస్సీ జనరల్), బాహుపేట (జనరల్), చిన్నకందుకూరు (ఎస్సీ జనరల్), మహబూబ్‌పేట (జనరల్) చొల్లేరు (బీసీ మహిళ) మర్రిగూడెం (జనరల్ మహిళ), రామాజీపేట (బీసీ జనరల్), పెద్దకందుకూరు (జనరల్), తాళ్లగూడెం (జనరల్ మహిళ), కాచారం (బీసీ జనరల్), ధర్మారెడ్డి గూడెం (బీసీ జనరల్), కమఠంగూడెం (జనరల్), చిన్నగౌరాయపల్లి (జనరల్), సాధువెల్లి (బీసీ జనరల్), గౌ రాయపల్లి (జనరల్ మహిళ), మాసాయిపేట (బీసీ జనరల్), సైదాపురం (ఎస్సీ మహిళ), మల్లాపురం (బీసీ మహిళ), దాతర్‌పల్లి (బీసీ మహిళ), రాళ్లజనగాం (జనరల్ మహిళ), జంగంపల్లి (ఎస్సీ మహిళ), లప్పానాయక్ తండా (ఎస్టీ జనరల్) మైలార్‌గూడెం (జనరల్)లుగా ఖరారయ్యాయి.

ఎంపీటీసీల రిజర్వేషన్లు ఇలా..

చిన్నకందుకూరు (బీసీ జనరల్), చొల్లేరు (ఎస్సీ జనరల్), వంగపల్లి (బీసీ),పెద్దకందుకూరు (జనరల్),కాచారం (బీసీ జనరల్) మాసాయిపేట (ఎస్సీ మహిళ) గౌరాయపల్లి (జనరల్) మల్లాపురం (బీసీ మహిళ) దాతర్‌పల్లి (జనరల్ మహిళ)లుగా ఖరారయ్యాయి.


ఆత్మకూర్(ఎం) మండలంలో..

ఆత్మకూరు(ఎం) : ఆత్మకూరు(ఎం) ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ రిజర్వేషన్లను అధికారులు ప్రకటించారు. ఆత్మకూరు(ఎం) ఎంపీపీ (బీసీ, జనరల్), జెడ్పీటీసీ (బీసీ మహిళ), కప్రాయపల్లి ఎంపీటీసీ(ఎస్సీ, జనరల్), ఆత్మకూరు(ఎం)(బీసీ, జనరల్), పల్లెర్ల (బీసీ మహిళ), కూరెల్ల (జనరల్), పారుపల్లి(జనరల్), కొరటికల్(బీసీ జనరల్), రహీంఖాన్ పేట(జనరల్ మహిళ), సింగారం(జనరల్ మహిళ)లగా ఖరారయ్యాయి.

సర్పంచ్ రిజర్వేషన్లు ఇలా..

కప్రాయపల్లి (ఎస్సీ జనరల్), కూరెల్ల (ఎస్సీ మహిళ), రాయిపల్లి (ఎస్సీ జనరల్), తుక్కాపురం (ఎస్సీ మహిళ), ఆత్మకూరు(ఎం) (బీసీ జనరల్) మొరిపిరాల (బీసీ మహిళ), పల్లెర్ల (బీసీ మహిళ), పారుపల్లి (బీసీ మహిళ), పోతిరెడ్డిపల్లి (బీసీ జనరల్), పుల్లాయిగూడెం (బీసీ జనరల్), రాఘవాపురం (బీసీ జనరల్), సింగారం (బీసీ మహిళ), టి. రేపాక (బీసీ జనరల్), తిమ్మాపురం(బీసీ మహిళ), కొరటికల్ (జనరల్ మహిళ), లింగరాజుపల్లి (జనరల్), మొదుగుకుంట (జనరల్), మొదుభావిగూడెం (జనరల్), పల్లెపహడ్ (జనరల్ మహిళ), రహీంఖాన్‌పేట (జనరల్ మహిళ), సారగండ్లగూడెం (జనరల్), సర్వేపల్లి (జనరల్ మహిళ), ఉప్పలపహడ్ (జనరల్) రిజర్వేషన్లు ఖరారయ్యాయి.

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక



అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

భువనగిరి : తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీని ఆదివారం పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్రగుంట వెంకటేశం, ఉపాధ్యక్షుడిగా కరిపె నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శిగా దర్గాయి నర్సింగ్‌రావు, సంయుక్త కార్యదర్శులుగా ఎర్రగుంట విఠల్, బండారు భిక్షపతిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాశం రాములు,, కోశాధికారిగా కొంగరి రవీందర్, గౌవర సలదారులుగా ప్రతికంఠం పూర్ణచందర్, కార్యవర్గ సభ్యులుగా రామచంద్రారెడ్డి, బ్రహ్మచారి, యాదగిరి, సత్తయ్య, రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో ఎన్నికల అధికారి జ్ఞానేశ్వర్, వెంకటయ్యగౌడ్, రాష్ట్ర అధ్యక్షులు నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సం బరాలు



కనుముకులలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలో ఆదివారం మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. స్థానిక వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అందంగా బతుకమ్మలను తయారు చేసిన మహిళలను శాలువా కప్పి సన్మానించి, నగదు పురస్కారాలను అందజేశారు.

నేడు బతుకమ్మ పోటీలు

ఆలేరు: ఆలేరు పట్టణంలోని ప్రధాన చౌరస్తాలతోపాటు పెద్దవాగు సమీపంలో సోమవారం బతుకమ్మ పోటీలను నిర్వహించనున్నట్లు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బేతి రాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5గంటలకు ఆయా చౌరస్తాల్లో జరిగే పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. విజేతలకు ఈ నెల 2న బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

రామాజీపేట వాసికి గ్రూప్-2 ఉద్యోగం



ఏలూరి సచిన్

యాదగిరిగుట్ట రూరల్: టీజీపీఎస్సీ ఆదివారం విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన ఏలూరి సచిన్ గ్రూప్-2 ఉద్యోగం సాధించాడు. అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, హ్యాండ్లూమ్ డిపార్ట్‌మెంట్ పోస్టుకు ఎంపికయ్యారు. ఐఏఎస్ సాధించడమే లక్ష్యమని సచిన్ తెలిపాడు.

బీసీ రిజర్వేషన్లు అమలు చేయడంపై హర్షం

మోత్కూరు : బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేయడంపై బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, మండల నాయకులు మర్రి కమల్‌నాథ్, వర్రె శ్రీనివాస్, జి.సతీష్, మల్లేషం పాల్గొన్నారు.

గుంతల రోడ్డుకు మరమ్మతులు

తుర్కపల్లి : మండలంలోని దత్తాయిపల్లి నుంచి ఇబ్రహింపూర్ వైపు రోడ్డుపై భారీ వర్షాలతో ఏర్పడిన గుంతలను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ఆదివారం తాత్కాలిక మరుమ్మతులు చేశారు. గుంతల్లో కంకర, డస్ట్ పోసి ప్రమాదాలను నివారించడానికి గుంతలు పూడ్చివేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎరుకుల వెంకటేష్ గౌడ్, దేవరుప్పల మల్లేష్, ఐలయ్య, దానబోయిన బొందయ్య, జిట్టా కిషన్ యాదవ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి దారి ఇవ్వాలి

తుర్కపల్లి : మండలంలోని రుస్తాపూర్ గ్రామంలో గల పోచమ్మ ఆలయానికి దారి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గ్రామ చౌరస్తాలో పలువురు గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాంత్,నర్సింలు, వంశీ,నరేష్, పరుశురాం,వినయ్ కుమార్, మధు, దుర్గాప్రసాద్, సురేష్, నారాయణ, నరసింహ, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు .

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన బోడ శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్‌కు అతడి బాల్య మిత్రులు ఆదివారం ఆయన ఇంటి వద్ద కలుసుకుని రూ.21,550 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బాల్య మిత్రులు తొంట వెంకటేషం, తొంట నర్సయ్య, ఎర్రబెల్లి నర్సయ్య, చిట్టిబాబు, అంజికుమార్, తొంట మురళీ, గట్టు ఉపేందర్, ఎర్రబెల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన రాకపోకలు



రోడ్డుపై ఏర్పాటు చేసిన బారికేడ్లు

భూదాన్‌పోచంపల్లి : హైదరాబాద్ ఎగువ నుంచి వస్తున్న వరదతో భూదాన్‌పోచంపల్లి మండలం జూలూరు, రుద్రవెల్లి వద్ద లోలెవల్ బ్రిడ్జి పై నుంచి మూసీ ప్రవహించడంతో ఆదివారం పోచంపల్లి నుంచి రాకపోకలు బంద్‌యాయి. మూసీ నది వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి ఈ మార్గంలో వాహనాలు వెళ్లకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మండల ప్రజలు పెద్దరావులపల్లి మీదుగా బీబీనగర్, భువనగిరికి వెళ్లాల్సి వస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఫర్నిచర్ బహూకరణ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని శివాజీ యువజన మండలికి తొర్ర యాదమ్మ జ్ఞాపకార్థంగా ఆమె కుమారుడు తొర్ర విష్ణు ఆదివారం ఫర్నిచర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షుడు మజ్జిగ నరేష్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్‌కుమార్, మాజీ అధ్యక్షుడు కొరె మల్లేష్, సరస్వతి విద్యాలయం ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

ఆత్మకూరు(ఎం): స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని పల్లెర్లలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయమన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కొరె భిక్షపతి, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, మాజీ సర్పంచ్ నాయిని నర్సింహ్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మరెడ్డి నరేందర్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.